తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

అగ్రికల్చరల్ కళాశాలకు బాంబు బెదిరింపు

తిరుపతి విద్య ఫిబ్రవరి 6 ప్రభాతవార్త
ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాలలో హ్యూమన్ ఐఈడీ బాంబు పెట్టామంటూ ఆగంతకుల నుంచి గురువారం ఉదయం కళాశాల అధికారులకు ఈమెయిల్ రావడంతో ఒక్కసారిగా విద్యార్థులు, అధ్యాపకులు ఉలిక్కిపడ్డారు. వెంటనే కళాశాల అధికారులు తిరుపతి రూరల్ పోలీసులకు సమా చారం అందించారు. కేరళ రాష్ట్రం నుంచి కళాశాలకు మెయిల్ అందినట్లు అధికారులు పోలీసులకు తెలియజేశారు. అప్రమత్తమైన పోలీసులు కళాశాలలోని అన్ని విభాగాలను బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్లతో జల్లెడపట్టారు. తనిఖీలలో ఎంటువంటి బాంబు ఆనవాళ్లు లేవని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. రూరల్ సీఐ చినగోవిందు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.గత రెండు నెలల క్రింత ఇదే కళాశాలకు తమిళనాడు రాష్ట్రం నుంచి బాంబు బెదిరింపులు రావడం గమనార్హం.

గృహ హింస కేసులో మూడేళ్లు జైలు

వడమాలపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:
గృహ హింస, అదనపు వరకట్నం వేధింపుల కేసులో 3 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు వడమాలపేట ఎస్ఐ ధర్మారెడ్డి తెలిపారు. వడమాలపేట మండలం పత్తి పుత్తూరు పంచాయతీ అమ్మగుంట గ్రామానికి చెందిన శ్రీవాణి తన భర్త మదన్‌మోహన్‌రెడ్డి, అత్త నాగమ్మ, ఆడబిడ్డ రాజ్యలక్ష్మి, మామ సుబ్బారెడ్డిలు అదనపు వరకట్నం కోసం వేధిస్తున్నారని, గృహ హింసకు పాల్పడుతున్నారని వడమాలపేట పోలీస్‌స్టేషన్‌లో 2016లో ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పుత్తూరు కోర్టులో కేసు నడిచింది. 2019లో శ్రీవాణి భర్త మదన్‌మోహన్‌రెడ్డి మృతి చెందారు. ముద్దాయిలు ఏ-2 బైనగారి నాగమ్మ, ఏ-3 రెడ్డెప్పగారి రాజ్యలక్ష్మి, ఏ-4 సుబ్బారెడ్డిలకు పుత్తూరు జేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ గోపాలకృష్ణ మూడు సంవత్సరాల జైలు శిక్ష, ఏ-2,ఏ-3 8 వేలు చొప్పున అపరాధం, ఏ-4 సుబ్బారెడ్డికి 9 వేలు అపరాధం విధించారు. డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో పుత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర పర్యవేక్షణలో కేసు నేరనిరూపణకు విశేష కృషి చేశారు. ఏపీపీ నిర్మల, వడమాలపేట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ధర్మారెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ వెంకట రమణరాజు పర్యవేక్షించారు.

అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్

4.20 కోట్లు విలువ గల ఎర్రచందనం, కారు, మోటార్ సైకిల్ స్వాధీనం

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త
అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు 8 మందిని అరెస్టు చేసి 4.20 కోట్లు విలువ గల సుమారు ఆరు టన్నుల ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్సు పోలీసులు తెలిపారు. తిరుపతి రెడ్ శాండర్ టాస్క్ ఫోర్సు హెడ్ సుబ్బారాయుడు సుచనల మేరకు ఎస్పి పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు ఈ నెల 5న తెల్లవారి జామున అటవీ సిబ్బందితో కలసి అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం, అన్నమయ్య డివిజన్, సానిపాయలో కొమిటోని చెరువు సమీపంలో ఒక కారు, ఒక మోటారు సైకిల్ నిలపబడి వుండి సదరు కారు దగ్గర కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ ఉ . అది గమనించిన టాస్క్ ఫోర్సు పోలీ సులు వారిని వెంబడించి 8 మందిని పట్టుకోగా మిగిలిన వారు పారిపోయారు. పట్టుబడిన ఎనిమిది మంది ముద్దాయిలను విచారించగా తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు గా గుర్తించి ఈ కేసులో వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎస్పి శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలు విచారణలో చెప్పిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు పోలీసులు తిరుపతి జిల్లా పోలీసులు కలిసి కర్ణాటక రాష్ట్రం హోస్కోట తాలుక కటికనిల్లి గ్రామం సమీపం గల నీలగిరి తోట చేరుకొని అక్కడ దాచి ఉంచిన 185 ఎర్రచందనం దుంగలను స్వాదినం చేసుకొని తిరుపతి టాస్క్ ఫోర్సు కు తరలించారు. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యా ప్తు కొనసాగుతోందన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు సిబ్బందిని టాస్క్ ఫోర్సు హెడ్ సుబ్బారాయుడు అభినందించారు. ఈ ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు, సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

మహానాడు తరువాతే 'నామినేటెడ్'!

ఆశలు రేపుతున్న 'తుడ', మార్కెట్ కమిటీలు

ప్రభాతవార్త-తిరుపతి:
తిరుపతి నగరపాలక కౌన్సిల్‌లో డిప్యూటీ మేయర్ పదవిని అందుకోవడంతో తిరుపతిలో కూటమి పార్టీలు జోష్‌లో ఉన్నాయి. ఇదివరకు తెలుగుతమ్ముళ్ళను ఊరిస్తూ వచ్చిన మలివిడత నామినేటెడ్ పదవులు తెలుగుదేశంపార్టీ మహానాడు తరువాతేననే ఉంటాయనే ప్రకటనతో ఆశలు నీరుగారిపోతున్నాయి. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవితోబాటు డైరెక్టర్ పదవులకు పలువురు టిడిపి సీనియర్ నేతలు తమతమ స్థాయిలో అధినేత,సిఎం చంద్రబాబును కలసి మనసులో మాట వ్యక్తం చేసేశారు. పార్టీ కష్టకాలంలో ప్రాణాలకు త్యజించి కలసి పనిచేశామని, ఇప్పుడు అదికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఇవ్వకుంటే ఎలా అని తమ మాటగా అదినేతకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికే పలువురు నేతలకు పలు కీలక పదవులను కట్టబెట్టిన ముఖ్యమంత్రి మలివిడతలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవికోసం టిడిపిలోనే పలువురు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. ఈ పదవిలో ఉన్న నాయకునికి టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యత్వం దక్కుతుంది. అదేతగాక తుడ పరిధి విస్తరించడంతో ఇప్పుడు ఇక్కడ ప్రాధాన్యత ఉంది. ఇక తిరుపతి మార్కెటింగ్ కమిటీ,పాకాల మార్కెటింగ్, చంద్రగిరి ,పుత్తూరు ,దామలచెరువు వంటి ప్రధాన మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్ల పదవులను పలువురు కూటమి నేతలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జిల్లాలో బిజెపి నాయకత్వం బలంగా లేకపోవడం, పట్టు కూడా నామమాత్రమే కావడంతో టిడిపి, జనసేన పార్టీల నేతల మధ్యే పోటీ నెలకొంది. 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ, బిజెపితో కలసి టిడిపి కూటమిపార్టీగా పోటీ చేశాయి. అయితే తిరుపతి నియోజకవర్గంలో తప్ప మిగిలిన చోట్ల టిడిపి ఎంఎల్ఏలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మలివిడత నామినేటెడ్ పదవులు వస్తాయని తిరుపతికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పలువురు సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, శ్రీధర్‌వర్మ, పుష్పావతియాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పులుగోరు మురళి, కంకణాల రజినీకాంత్‌నాయుడు పలువురు వేచిచూస్తున్నారు. నామినేటెడ్‌లో పలు కీలక పదవులు ఉన్నా టిడిపిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ఇక సంక్రాంతి పండుగ తరువాతేనని తేలిపోయింది. తిరుపతి,శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి, చిత్తూరు నియోజకవర్గాల నుండి కూటమి పార్టీల్లో టిడిపికే అధికసంఖ్యలో కేడర్ బలంఉంది. ప్రాధాన్యత ఉన్న నాయకులు ఉన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడిన వారికే ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తున్నారు.

రాష్ట్రంలో పీ4 పాలసీ అమలుకు శ్రీకారం

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు

తిరుపతి కలెక్టరేట్, జనవరి 6 ప్రభాతవార్త
ఏపీలో పీ4 అమలుతో నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ తయారీ జీరో పావర్టీ(పబ్లిక్, పీపుల్స్, ప్రైవేట్ పార్టనర్ షిప్) పాలసీ దిశగా పక్కాగా ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఆచరణాత్మక ప్రణాళికలు తయారు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తూ ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం సీఎం విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీరో పావర్టీ దిశగా అడుగులు వేయాలన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 మేరకు పది సూత్రాల అమలుతో రాష్ట్రం, జిల్లా 15 శాతం పైగా వృద్ధి రేటు సాధించడం లక్ష్యంగా ప్రణాళికలు తయారీ, అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కంప్రెజ్డ్ బయో గ్యాస్ సెట్ ఆఫ్ కోసం కావాల్సిన స్థలం సేకరణ సత్వరమే చేయాలన్నారు.

మార్గదర్శకాల మేరకు వాటి టైం లైన్ మేరకు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే ఎంఎస్ఎంఈ సర్వే మార్చి నాటికి పూర్తి అయ్యేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, ముఖ్య ప్రణాళిక అధికారి, డీపీవో సుశీలాదేవి, డీఎంహెచ్‌వో బాలాజీ నాయక్, ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్ విజయకుమార్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బిసీలు రాజ్యాధికారం వైపు అడుగులు

- జాతీయ బిసీ సెమినార్‌లో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

న్యూఢిల్లీలో బిసీల సమావేశంలో జాతీయ బిసీ నాయకులతో కలిసి పాల్గొన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:
ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీలు విద్యనభ్యసించినపుడే రాజ్యాధికారం వైపు అడుగులు వేయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలుగుదేశం పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో గురువారం జరిగిన జాతీయ స్థాయి బిసీ సెమినార్‌లో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బిసీలకు పార్లమెంటులో స్థానం కల్పించాలన్నారు. తమ హక్కులు, ప్రయోజనాల కోసం అన్ని సామాజిక వర్గాలు పోరాటం చేయడంలో తప్పు లేదని, అది రాజ్యంగం కల్పించిన హక్కు అన్నారు. దేశంలోని అన్ని వనరులపై వెనుకబడిన వర్గాలకు హక్కు వుందని, ఐక్యతతో వుంటే వాటిని స్వాధీనం చేసుకోవచ్చునని పిలుపునిచ్చారు. పార్లమెంటులో బిసీలకు ప్రాధాన్యత కల్పించాలని చేస్తున్న పోరాటంను కేంద్ర ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందన్నారు. బిసీలకు సముచత స్థానం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తాను ఆశిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఎ కూటమి ప్రభుత్వం సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బిసీలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారికి అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తప్పనిసరిగా అందించాని ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన సూళ్లూరుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల పరిసరాలు, వంట గదులను, బియ్యం, కూరగాయల నిల్వలను, వంటలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భోజనంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని, ఇందులో భాగంగానే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాట్లు చేస్తుందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. ఈ విషయాల్లో ఎలాంటి సమస్య ఉన్నా వాట్సాప్ నంబర్ 9490551117కు సమాచారం అందించాలని కోరారు.

25న శివయ్యకు సిఎంచే సారె !

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరునికి మొదటి సారి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు అందించనున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓ వైపు ఆలయాధికారులు,దేవాదాయశాఖ,మరో వైపు రాజకీయ నాయకులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శివరాత్రికి పట్టు వస్త్రాలను అందించుటకు సన్నాహాలు చేస్తున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను అందించే సంప్రదాయాన్ని 1999లో అప్పటి మంత్రి హోదాలో ఉన్న బొజ్జల గోపాకృష్ణారెడ్డి ప్రవేశ పెట్టారు.ఈ నెల 1న జరిగిన శివరాత్రి సమీక్షలో రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు ఈ ఏడాది శివరాత్రికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలను అందిస్తారని ప్రకటించారు.గురువారం ప్రభుత్వం జిఓ జారి చేసింది.ఈ మేరకు ఈ నెల 25న సాయంత్రం పట్టు వస్త్రాలను అందించుటకు నిర్ణయించినట్లు సమాచారం అందింది.గతంలో జిల్లాకు చెందిన మంత్రి లేదా ఇన్‌చార్జి మంత్రి పట్టు వస్త్రాలను అందించే వారు. అయితే ఈ సారి జిల్లాకు సంబంధించి మంత్రి వర్గంలో స్థానం లేదు.అంతేకాక తిరుపతిజిల్లాకు చెందిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి దేవాదాయశాఖ మంత్రి అభ్యర్థించినట్లు తెలిసింది.

మృతదేహం వద్ద పేలిన టపాకాయల మూట

గంగవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :
మృతదేహాన్ని దహన క్రియలు కోసం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు టపాకాయల మూటపై పడడంతో పది మంది తీవ్రగాయాలపాలైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది.స్థానికుల కథనం మేరకు గంగవరం మండలం దండపల్లె గ్రామానికి చెందిన మునెమ్మ(80) అనే వృద్ధురాలు గ్రామంలో మృతి చెందడంతో సాయంత్రం అంత్యక్రియలకు సిద్ధం చేస్తుండగా పక్కనే అంత్యక్రియల కోసం తీసుకువచ్చిన టపాకాయల మూటపై ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు పడడంతో టపాకాయల మూట ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో్ గామనికి చెందిన గురవయ్య(60),కుమార్‌నాయుడు(34), వెంకటరమణ(50),బాబు(50)లతో పాటు అంత్యక్రియలకు హాజరైన వికోట,బంగారుపాళ్యం,యాదమరి,చిత్తూరుకు చెందిన మృతురాలు బందువులు, తదితరులు తీవ్రంగా గాయపడ్డారు.తీవ్రంగా గాయపడ్డవారిని స్థానికులు 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కదం తొక్కిన వెటర్నరీ జూడాలు

తిరుపతి నగరంలో వెటర్నరీ విద్యార్థుల భారీ ర్యాలీ,మానవహారం సమ్మె విరమించాలంటూ వర్సిటీ అధికారుల బెదిరింపులు నాల్గొవ రోజుకు చేరిన జూడాల సమ్మె

తిరుపతి విద్య ఫిబ్రవరి 6 ప్రభాత వార్త
గౌరవ వేతనాన్ని పెంచాలంటూ తిరుపతి ఎస్వీ వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు చేస్తున్న సమ్మె నాల్గొవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా గురువారం తిరుపతి వెటర్నరీ వర్సిటీ నుంచి మూడు కిలో మీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించి వుయ్ వాంట్ జస్టీస్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం నగరంలోని బాలజీ కాలనీ సర్కిల్ వద్ద మానవహారం చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు నెలలుగా ప్రభుత్వానికి, వర్సిటీ అధికారులకు స్టైఫండ్ పెంచాలని వేడుకుంటూ వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం అందుతున్న రూ. 7వేల గౌరవవేతనంతో మూడు పూటలా భోజనం చేయలేకున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. మిగిలిన వైద్యరంగాలలో ఇంటర్నిష్ చేస్తున్న విద్యార్థులకు రూ.26 వేలకు పైగా ఇస్తూ మోళిక వసతులు కల్పిస్తున్నారని అదే తరహాలో తమకు గౌరవవేతనం అందించాలని డిమాండ్ చేశారు.వర్సిటీ అధికారులు సమ్మె చేస్తున్న విద్యార్థులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని,మహిళా విద్యార్థులకు హాస్టల్ నుంచి కళాశాలకు వెళ్లే బస్సు సదుపాయాన్ని సైతం నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె విరమించకపోతే తలిదండ్రులకు సమాచారం అందిస్తామని హెచ్చరిస్తున్నట్లు వాపోయారు. అధికారుల బెదిరింపులకు భయపడే ప్రసక్తేలేదని తమకు న్యాయం జరిగే వరకు సమ్మె విరమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో వెటర్నరీ విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి కష్టాల కట్టడికి పక్కా చర్యలు



చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:
రానున్న వేసవి దృష్టిలో వుంచుకుని మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఇప్పటి నుండి పక్కా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనం నుండి గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ రానున్న వేసవిలో తలెత్తనున్న మంచినీటి సమస్యను కట్టడి చేయడానికి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇలు, డిఇఇలు, ఎఇఇలు, ఇఓపిఆర్డీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో వుంచుకుని ప్రతి మండలంలో ప్రస్తుతం వున్న నీటి వనరులను గుర్తించి వాటి స్థితిగతులపై మార్చి 15వ తేదీ వరకు జరుగనున్న సర్వేలో బోర్ వెల్స్, చేతి పంపుల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలను పక్కాగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు వారి పరధిలో మంచినీటి సరఫరాకు సంబంధించి పూర్తి సమాచారంను సంబంధిత సిబ్బంది ద్వారా తెలుసుకోవాలన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులందరు సమన్వయంతో పని చేసి ప్రతి పంచాయతీ వారీగా పని చేస్తున్న బోర్ల వివరాలు, చేతి పంపులు, డిపెనింగ్‌కు అవకాశం వున్న బోర్ల వివరాలు, ఇది వరకు ట్రాన్స్ పర్టేషన్ చేస్తున్న గ్రామాలు, టైఅప్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామాల పూర్తి వివరాలను సవివరంగా సేకరించడం ద్వారా మంచినీటి ఎద్దడి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై పకడ్డందీగా ప్రణాళిక సిద్ధం చేయడానికి అవకాశం వుంటుందన్నారు. ఆ దిశగా అధికారులందరు సమిష్టిగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే పంచాయతీ సెక్రటరీలు వారి పరిధిలో వున్న మంచినీటి వనరులు కలుషితం కాకుండా సురక్షితమైన మంచినీటి సరఫరా ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా రక్షిత మంచినీటి ట్యాంకును నెల రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, ఇందుకు సంబంధించి గూగుల్ ఫోటోలను ఎంపిడిఓలు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు వైద్యఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలు, వ్యాప్తి చెందడానికి అవకాశం వున్న ప్రాంతాల సమాచారంను తెలుసుకుని వ్యాధుల కట్టడికి పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సేవించడం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడే అవకాశం వుంటుందని, దీనికి సరైన పరిష్కారంగా సురక్షిత మంచినీటి సరఫరా చేయడానికి పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడే విధానం

పూతలపట్టు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త వ్యవసాయానికి నానో యూరియా ఎలా వాడే విధానం ఇది అన్ని పంటలకు ఉపయోగపడుతుంది అని వ్యవసాయ అధికారిని మధురవాణి అన్నారు. ఆమె మాట్లాడుతూ సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన వ్యవసాయానికి ఉపయోగపడుతుందన్నారు. ఎరువులు వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పంట ఉత్పత్తి పెరుగుదల నాణ్యత కూడా పెరుగుతుందని తెలిఎపారు. ఎరువుల యొక్క రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయని, రవాణా సులభం అవుతుందన్నారు.

– లిక్విడ్ నానో యూరియా పిచికారీ విధానం పెరిగిన పంటకు లిటరు నీటికి 2 నుంచి 4 మిలీ నానో యూరియా ద్రావణం కలిపి పిచికారి చేయాలి. నానో యూరియాను తక్కువ నత్రజని అవసరమయ్యే పంటలలో లీటరు నీటికి 2 మిలీ, ఎక్కువ నత్రజని అవసరమయ్యే పంటలలో 4 మిలీ వరకు వాడవచ్చు, నానో యూరియాను తృణధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, పత్తి మొదలైన వాటిలో రెండుసార్లు వేయవచ్చు, పప్పు ధాన్యాలలో ఒకసారి మొలకెత్తిన 30 నుండి 35 రోజుల తర్వాత మొదటి పిచికారీ లేదా ఒక వారానికి ముందు రెండవ పిచికారి చేయాలి. పుష్పించే ఒక ఎకరం పొలానికి స్ప్రింక్లర్‌కు దాదాపు 150 లీటర్ల నీరు సరిపోతుంది.

– నానో యూరియా పిచికారి సూచనలు, జాగ్రత్తలు.. ఉపయోగించే ముందు మందు బాటిల్‌ను బాగా షేక్ చేయాలి. ఉదయం లేదా సాయంత్రం పిచికారీ చేయాలి. బలమైన సూర్యకాంతి. బలమైన గాలి, భారీ మంచులో ఉపయోగించవద్దు. నానో యూరియాను పిచికారి చేసిన 12 గంటల్లోపు వర్షం పడితే మళ్లీ పిచికారి చేయాలి. జీవ ఉత్ప్రేరకాలు 100 శాతం కలిగే ఎరువులు, వ్యవసాయ రసాయనాలతో కలిసి ఉపయోగించవచ్చు. ఉత్తమ ఫలితాల కోసం నానో యూరియాను దాని తయారీ తేదీ నుండి 2 సంవత్సరాలలోపు ఉపయోగించాలి. నానో యూరియా విషపూరితం కాదు. అయితే భద్రత కోసం పంటపై పిచికారీ చేసేటప్పుడు ఫేస్ మాస్క్, గ్లోజులు వాడాలని సూచించారు.

నాగరాజుకి ఘన సత్కారం

సత్యవేడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సానాటి నాగరాజుకు గురువారం ఘనంగా సత్కరించారు. మండలంలోని మదనంబేడు శ్రీసాయి వెంకటేశ్వర కల్యాణ మండపంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో నాగరాజుకు ఘనంగా సత్కారం చేయడంతో జర్నలిస్టుల సమస్యపై నాగరాజు నిరంతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ముదిరాజ్ సంఘానికి చెందిన నాయకులు నాగరాజుని శాలువలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పరందామనాయుడు, కుమార్, కోదండయ్య, గోపి, స్వీట్ షాపు నాగరాజు, గురు, ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏ పి షెడ్యూల్డ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

తిరుపతి విద్య ఫిబ్రవరి 6 ప్రభాత వార్త

డాక్టర్ కే నాగయ్య ఆధ్వర్యంలో చెల్లప్ప మేస్త్రి డాక్టర్ అంబేద్కర్ భవన్ కేంద్రంలో బడుగు బలహీన వర్గాలకు సేవలందిస్తున్న ఏ పి షెడ్యూల్డ్ కావాలా సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశెట్టి రుద్రయ్య తెలిపారు. ఎస్సీ ఉద్యోగులు మాత్రమే సభ్యులుగా గలిగిన తిరుపతి జిల్లా అధ్యక్షునిగా ఈ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కె. భూపాల్, ఇభూపాల్ కోశాధికారిగా ఎం. ధనుంజయ మరో 16 మంది కార్యవర్గంలో ఆఫీసు బేరర్లుగా ఎరికైయ్యారు. రిటైర్ అయిన తరువాత కూడా కొంత మంది ఈ భవన పవిత్రతను దెబ్బతీసేలా దెబ్బతీసేలు తామే నాయి ఖినాయకులమని చెబుతు అమాయకులైన యితర ఎస్సీలను సంఘ సంఘాలను తప్పుదారి పట్టిస్తూ అయోమయాన్ని అయెమయాన్ని సృష్టినదాన్ని ఎస్సీ ఉద్యోగులేకు అధికారులు కూడా గుర్తించి తగు కట్టడి చేయలని ఆయన అన్నారు. ఎస్సీల సంక్షేమం, విశ్వత అభివృద్ధికి పునరంకితం పన్నినే స్తారుని నూతనంగా ఎన్నికైన నేతలు ప్రకటించారు.

మండలంలో అక్రమణలన్నింటిని తొలగిస్తాం

.తొట్టంబేడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఆక్రమణలన్నింటిని తొలగిస్తామని తహశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. గురువారం మండల కేంద్రానికి సమీపంల ఉన్న రామచంద్రాపురం గ్రామంలో రెవెన్యూ సర్వే నంబర్ 90/1లో ఉన్న అక్రమకట్టడాలను విఆర్ఓతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఓ మైనార్టీ నాయకుడు ఇష్టారాజ్యంగా ఆక్రమణలు చేస్తుండడం తన దృష్టికి వచ్చిందని అయితే మరో వ్యక్తి సుబ్రమణ్యం కూడా ఇష్టారాజ్యంగా కట్టడాలు నిర్మించేస్తున్నారని దీంతో ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలను పరిశీలించారు. గతంలో తహశీల్దార్ మధుసూధనరావు డిప్యుటీ తహశీల్దార్‌గా ఉన్నపుడు ఇదేవివాదంలో ఈ గ్రామానికి చెందిన 11మందిని జైలుకు పంపిన విషయం విదితమే. అక్రమకట్టడాలను ఎక్కడ ఉన్నా గుర్తించి వాటిని జెసిబితో తొలగిస్తామన్నారు. శాసనసభ్యులు బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి దృష్టికి ఆక్రమణలను తీసుకెళ్తామన్నారు. వారంతట వారే తొలగిస్తే సరైందని తాము జెసిబితో తొలగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే 90/1లో ఇప్పటికే అక్రమకట్టడాలను ఎంచక్కా కట్టేశారు. మిగిలిన స్థలాన్ని పిఎసిఎస్ పెట్రోలు బంకుకు, పాఠశాల భవనానికి, సబ్ ట్రెజరీ కార్యాలయానికి స్థలం కేటాయించడంతో పాఠశాల భవనం, సబ్‌ట్రెజరీ భవనాలు పూర్తయ్యాయి. పరిశీలనలో ఆయనతో పాటు విఆర్ఓ గోపి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 30మంది ఎంపిక

.తొట్టంబేడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీస్వామి విద్యాప్రకాశనంద పురుషుల డిగ్రీ కళాశాలలోని జెకెసి విభాగం ఆధ్వర్యంలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈజాబ్ మేళాకి వీల్స్ ఇండియా లిమిటెడ్ మరియు డైకాన్ ప్రతినిధులు హాజరయ్యారు. 45 మంది యువతీ యువకులు హాజరుకాగా వీరికి ఇంటర్వ్యూలను నిర్వహించి 30 మందిని ఎంపికచేసినట్లు ప్రిన్సిపల్ డా.వై.నాగరాజు నాయుడు తెలిపారు. ఎంపికైన వారికి వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఇస్తామన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహవర్మ, జెకెసి కో ఆర్డినేటర్ డా.టి.గంగారాం, డా.సతీష్, జెకెసి ఎఫ్‌టిఎం పి.గిరిజమ్మ మరియు ఇతర సిబ్బంది ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించి అభినిందిచారు. వీల్స్ ఇండియా హెచ్ఆర్ నజరుల్ ఇస్లాం, మరియు డైకాన్ హెచ్ఆర్ దొరబాబు పాల్గొన్నారు.

పెద్దకన్నలి ఉన్నత పాఠశాలలో ఆర్వో సిస్టం ఏర్పాటు

.తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న ముంబైకు చెందిన ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ లిమిటెడ్ సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు అవసరమైన సుమారు రూ.1.50లక్షలు విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు, వాటర్, ఆర్వోసిస్టం మరియు విద్యార్థులకు అవసరమైన అట్టలు జామెంట్రీ బాక్సులు, సామగ్రి ఉచితంగా పంపిణీచేశారు. ఈసంస్థ దేశంలోని ఏడు రాష్ట్రాల్లో హౌసింగ్ లోన్‌ల ద్వారా పేద ప్రజల బాధలను తీరుస్తూ మరియు ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఏడాది చేయడం జరుగుతుందన్నారు. సంస్థ సిఈఓ మరియు ఎండి శ్రీకాంత్‌రవల్కర్ మరియు మోహన్, మురళీ, శివ, ఎంపిడిఓ సురేంద్రనాథ్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవయ్య, స్రవంతి మరియు గీత తదితరులు పాల్గొన్నారు.

దళితవాడ దారికి రాళ్ళు అడ్డుకట్ట

చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

తమ దళితవాడకు వెళ్తున్న దారిని కొంతమంది అగ్రకులస్తులు రాతి కూసాలు నాటి దారి లేకుండా చేశారని పెనుమూరు మండం పులికల్లు పంచాయతీ చెర్లోపల్లి దళితవాడ ప్రజలు ఆరోపించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో గురువారం చెర్లోపల్లి దళితవాడకు చెందిన గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ దళితవాడకు చెందిన దారి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఈ క్రమంలో అగ్రవర్గాలకు చెందిన కొంతమంది దళితవాడ దారికి అడ్డంగా రాతి కూసాలు నాటి దారి లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం దళితులు వెళ్తున్న దారిలో తాము వెళ్ళరాదని గ్రామస్తులు పేర్కొంటున్నారని, ఈ విషయంపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ తహసిల్దారుకు సత్వరం దళితులకు దారి కల్పించి నాటిన రాతి కూసాలను తొలగించాలని ఆదేశించినప్పటికీ తహసిల్దారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఈ మేరకు తమ దళితవాడకు దారి సౌకర్యం కల్పించి పుణ్యం కట్టుకోవాలని వారు అధికారులను కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలు

పాలసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైకు చెందిన ఎంఎన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 42 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకోగా ఇందులో 9 మందికి ఆపరేషన్లు చేయడానికి అర్హులుగా గుర్తించారు. వీరిని చెన్నైలోని ఆసుపత్రికి వాహనం ద్వారా తీసుకెళ్ళి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్యాధికారులు పేర్కొన్నారు. కంటి పరీక్షల కోసం వచ్చిన రోగులకు స్థానిక వైద్యాధికారి డాక్టర్ మోహన్‌కృష్ణ ఉచిత భోజనం ఏర్పాట్లు చేశారు.

పక్కాగా న్యాయం

– ఎస్ఐను ఆదేశించిన నగరి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్

పాలసముద్రం, పిబ్రవరి 6 ప్రభాతవార్త:

పోలీసు స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చిన ప్రజలకు పక్కాగా న్యాయం చేయాలని పాలసముద్రం ఎస్ఐ చిన్నరెడ్డప్పను నగడి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ ఆదేశించారు. పాలసముద్రం పోలీస్ స్టేషన్‌ను నగరి డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో వున్న కేసులను సత్వరం దర్యాప్తు నిర్వహించి పూర్తి చేయాలని ఎస్ఐ చిన్నరెడ్డప్పను ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, సీజ్ చేసిన వాహనాల వివరాలను డిఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ మాట్లాడుతూ పోలీసులు విధుల నిర్వహణలో అప్రమత్తంగా వుండాలని, స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే వారిని మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. పాలసముద్రం మండలం తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా వుండటంతో అక్రమ ఇసుక, మద్యం, నాటుసారా, రేషన్ బియ్యం తదితరాలు స్మగ్లింగ్‌కు అవకాశం ఎక్కువగా వుంటుందని, దీనిపై పక్కాగా నిఘా వుంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిన్నరెడ్డప్ప, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన బడ్జెట్.. బిజెపి సంబరాలు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ చరిత్రలోనే హైలెట్‌గా నిలిచిందని పేద ఉద్యోగ వర్గాల వికాసమే ధ్యేయంగా బడ్జెట్ సమ ర్పించారని బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పుంగనూరు పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ఈ మేరకు సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోదీ చిత్ర పటానికి పుష్పా భిషేకం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు జగదీశ్ రాజు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరాల జల్లు అని అన్నారు. ఈ బడ్జెట్ మధ్య తరగతి వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.

వేసవిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళిక

– మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు

కుప్పం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఈ దఫా వేసవిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగు ప్రణాళికలు అమలు చేస్తామని కుప్పం మున్సిపల్ కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు, అభివృద్ధి పనులకు సంబంధించి ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. కుప్పం మున్సిపల్ పరిధిలో ఇప్పటికే నీటి ఎద్దడి నివారణకు 15 బోర్లు డ్రిల్ చేయించామన్నారు. వీటికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకై రెస్కో అధికారులను విద్యుత్ స్థంభాల కోసం కోరినట్లు చెప్పారు. రెస్కో అధికారులు విద్యుత్ స్థంభాలు కేటాయించగానే విద్యుత్ సౌకర్యం కల్పించి 15 బోర్లను అందుబాటులో తెస్తామన్నారు. కుప్పం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం కడ ద్వారా మంజూరు చేసిన 92కోట్ల నిధులలో తొలివిడతగా 42కోట్లతో పలు అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. మార్చి నెలనుంచి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా గృహ, నీటి పన్ను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

బిసిల బలోపేతాన్ని అడ్డుకుంటున్న వైకాపా

– రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి గౌనివారి

శాంతిపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న బిసిల బలోపేతాన్ని వైకాపా అడ్డుకుంటోందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బిసిలకు తొలిసారి ఇచ్చిన షాపులను అడ్డుకోవడం తగదన్నారు. మద్యం దుకాణాల కేటాయింపుపై ఇరవై మంది కోర్టులో పిటీషన్లు వేస్తే అందులో 12 పిటీషన్లు నేరుగా వైకాపా నేతలు మిగతావి వారి సానుభూతిపరులు వేసినవేనన్నారు. దీంతో వైకాపా కుట్రలు బయటపడ్డాయన్నారు. బిసిల వ్యతిరేకిగా జగన్‌రెడ్డి నిరూపితమయ్యారన్నారు. బిసిలు ఆర్థికంగా బలోపేతం కాకుండా నిరోధించేందుకు కోర్టుల ద్వారా వైకాపా నేతలు ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి ఎంత అడ్డుకున్ని తమ ప్రభుత్వం బిసిలను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడం తథ్యమన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పక్కాగా సమయ పాలన

– కలెక్టరేట్‌లోని కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

కలెక్టరేట్‌లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పక్కాగా సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం కలెక్టరేట్‌లోని జ్యోతిరావుపూలే భవన్, వివేకానంద భవన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లోని అన్ని కార్యాలయాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది కచ్చితమైన సమయపాలన పాటించి పని వేళల్లో ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా సచివాలయంలోని మూడు భవనాల్లో ఇప్పటికే వివేకానంద భవన్, జ్యోతిరావుపూలే భవన్‌లకు పెయింటింగ్ చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భనవ్‌కు సైతం పెయింటింగ్ చేయించడం జరుగుతుందన్నారు. అలాగే కార్యాలయపు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యాలయాల పరిసరాల్లో నిరుపయోగంగా వున్న వస్తువులను తొలగించాలని ఆదేశించారు. అలాగే ప్రతి సెక్షన్‌లో ఫైల్స్‌ను సక్రమంగా వుంచుకోవాలని, జిల్లా సచివాలయ ఆవరణలో వాహనాల పార్కింగ్ కోసం ఒక షెడ్ నిర్మాణం చేపట్టాలని కలెక్టరేట్ ఎఒ కులశేఖర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు కంచం వెంకటప్పనాయుడు మృతి

–బోయకొండ రహదారి మూలకర్తగా గుర్తింపు

చౌడేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



శతాధిక వృద్ధుడు, బోయకొండ మాజీ ఛేర్మన్ శివప్పనాయుడు తండ్రి కంచం వెంకటప్ప నాయుడు(102)మృతి చెందాడు. 1923లో జన్మించిన ఆయన పెద్దయల్లకుంట్ల, నిమ్మనపల్లి మండలం బండ్లపైలకు విఎంగా వుంటూ 1952లో లద్దిగం-బోయకొండ రహదారికి మూలకర్తగా వ్యవహరించారు. కరువు విలయతాండవం చేసిన రోజులను గుర్తు పెట్టుకొని చెరువులు, బావులు తవ్వించి ప్రజాభివృద్ధికి బాటలు వేసిన రాజకీయ దురందుడుగా సుపరిచితుడు. సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే విద్య ఒక్కటే మార్గమని గ్రహించిన కంచం వెంకప్పనాయుడు తన కుటుంబంలోని వ్యక్తులందరినీ విద్యావేత్తలుగా చేసి ఆదర్శంగా నిలచాడు. వారి కుటుంబం అడుగుజాడల్లో నడచిన ఈ ప్రాంత వాసులు అనేక ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. అలాంటి ఆయన తన సొంత గ్రామం దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లిలో తనువు చాలించాడు. కంచం వెంకటప్పనాయుడు మృతి పట్ల రాజకీయ పార్టీల నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్తలు సంతాపాన్ని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

చౌడేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చౌడేపల్లి ఆరోగ్య కేంద్రంలో ఈనెల 7న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యాధికారి పవన్‌కుమార్ తెలిపారు. ఆర్ఎల్ జాలప్ప ఆసుపత్రి దేవరాజ అరసు వైద్యకీయ మహా విద్యాలయం వారి ఆధ్వర్యంలో జరిగే శిబిరంలో ఉచిత కంటిపరీక్షలు, అవసరమైనవారికి ఆపరేషన్లను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. కంటి సమస్యలున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ ర్యాలీ

పూతలపట్టు, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త

మండల కేంద్రంలో కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జాతీయ నూలి పురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా ర్యాలీ, అవగాహన సదస్సు డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోస్టర్లు ప్రదర్శించి, పాంప్లెట్లు కూడా పంచారు. డాక్టర్ ప్రవీణ సి హెచ్ ఓ శ్రీనివాస్ మూర్తి ఎంఎల్‌హెచ్‌పి లు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లులు సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

అర్హులైన వారికి రుణాలు అందేలా చర్యలు తీసుకోండి

–ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

ప్రభుత్వం తరపున స్వయం ఉపాధి పథకాలను అర్హు లైన వారికి అందించాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అధి కారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, సిబ్బం దితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ రుణాలకు వస్తున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రుణాలు అందించాలని సూచించారు. రుణాలకు వచ్చిన దరఖాస్తుల ఎంపికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మున్సిపాలటీలో నీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ గంగన్న శిరస్సు ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ పూర్తి కావడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరాంచారు. ఈ కార్యక్రమంలో టిపిబిఒ ఇందిరా, ఏఈ స్నేహప్రియా, సర్వేయర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

–ఎస్ఐ స్వర్ణతేజ

పలమనేరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబందనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పలమనేరు ఎస్ఐ స్వర్ణతేజ హెచ్చరించారు. పట్టణంలో నానాటికి ట్రాఫిక్ సమస్య అధికం కావడంతో ఎస్ఐ స్వర్ణతేజ గురువారం పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న బజారు వీధి, జవిళి వీధి, గుడియాత్తం రోడ్డులలో ట్రాఫిక్ నియంత్రణకు ఒకవైపు వాహనాల పార్కింగ్ నిబంధనలను పాటించాలని దుకాణ దారులకు సూచించారు. ఒకవైపు పార్కింగ్ బోర్డులను రోడ్లపై ఏర్పాటు చేయడం జరిగిందని నిబంధనలు పాటించని వాహనాలకు జరిమాన తప్పదని దుకాణదారులను హెచ్చరించారు. యువత సాయంత్రం సమయాలలో అతి వేగంగా వాహనాలను నడుపుతున్నారని, అతివేగం, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొండమాన్ ఆలయ అభివృద్ధికి సహకరించండి

టూరిజం బస్సులను తరలించండి:కోనేరు బాగు చేయండి

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలంటూ గురువారం ధార్మిక వేత్త కందాటి శేఖర్‌రెడ్డి టిటిడి బోర్డు సభ్యులు బిజెపి నాయకుడు భానుప్రకాష్‌రెడ్డిని కలసి అభ్యర్థించారు. ఆయన ఈ నెల 12న ఆలయాన్ని సందర్శించి అభివృద్ధికి సంబంధించి బోర్డు సమావేశంలో ప్రతిపాదిస్తామంటూ భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఆలయాభివృద్ధికి సంబంధించి శేఖర్‌రెడ్డి విన్నవిస్తూ ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా శ్రీకాళహస్తి నుంచి విశేష సంఖ్య లో భక్తులు హాజరౌతున్నట్లు వివరించారు. గతంలో ఈ ఆలయాన్ని పర్యాటక కారిడార్‌లో పొందుపరచి పర్యాటక శాఖ బస్సులను నడిపే వారని కానీ ఏ కారణం చేతనో ప్రస్తుతం రావటం లేదని బోర్డు సభ్యుని దృష్టికి తెచ్చారు. ఇక ఎక్కడా లేని విధంగా ఆలయానికి సంబంధించిన కోనేరు ఉందని కానీ అది అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గతంలోకూడా టిటిడి కి విన్నవించామన్నారు. చుట్టూ నీరు మధ్య లో శ్రీకృష్ణునివిగ్రహం ఉందని వివరించారు. ఇక ఆలయం వద్దకు రావాలంటే సరైన రోడ్డు సదుపా యాల్లేదని రోడ్లు వేడల్పు చేయాలన్నారు. ఇక నిత్యకళ్యాణానికి శ్రీకారం చుట్టాలన్ని కోరినట్లు శేఖర్‌రెడ్డి వివరించారు.

మృతుల కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

విజయపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో బుధవారం రాత్రి మృతి చెందిన రవి, మంజుల కుటుంబానికి న్యాయం చేయాలని మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్‌లో గురువారం నింద్ర మండలం అగరం దళితవాడ వాసులు ధర్నా నిర్వహించారు. మాకు న్యాయం జరిగే వరకు

ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి కమిషనర్ స్థల పరిశీలన

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

నగరంలో ప్రజా అవసరాల దృష్ట్యా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో ప్రజల కోసం మరిన్ని ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులతో కలసి రైల్వే స్టేషన్, జగజ్జీవన్ రామ్ పార్కు ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని అన్నారు. ఈ మేరకు ప్రజల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వే స్టేషన్‌తో మరి కొన్ని ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ మేరకు స్థల పరిశీలన చేశామని అన్నారు. వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకోండి

కమిషనర్ ఎన్. మౌర్య

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి పిఎంఏవై 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయంలో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

మహా కుంభమేళా యాత్రకు ఆర్టీసిచే బస్సు సౌకర్యం

తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మహా కుంభమేళా ప్రయాగరాజ్, ఉత్తరప్రదేశ్ (గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణీ సంగమం) సందర్భంగా తిరుపతి నుండి ఏసీ మల్టీఆక్సిల్ వోల్వో ఏసీ బస్సు (45 సీటర్) ప్యాకేజీ టూర్ ను తిరుపతి నుండి ఏర్పాటు చేయడం జరిగిందని డివిజనల్ మేనేజర్ శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ బస్సు తిరుపతి నుండి బస్సు ఈ నెల 11వ తేది ఉదయం 5 గంటలకు బయలుదేరి, 18వ తేది సాయంత్రం 5 గంటలకు తిరుగు ప్రయాణం, ఒకరికి పెద్దలకు రూ. 22000, పిల్లలకు: 19000 (3 నుండి 10 సం) వరకు (రవాణా చార్జీలు ఏసీ, ఫ్రెష్ అప్, గైడ్ సౌకర్యంతో కలిపి), ఒంటిమిట్ట, బాసర, జబల్పూర్ లోకల్ సైట్ సీయింగ్, చిత్రకూట్ లోకల్ సైట్ సీయింగ్, ప్రయగరాజ్ స్నానం, వారణాసి లోకల్ సైట్ సీయింగ్, నాగపూర్ లోకల్ సైట్ సీయింగ్. ధర్మపురి, మహానంది ప్రదేశాలు చూపబడుతుందన్నారు. బస్సు శ్రీనివాసం (టీటీడీ), బయలుదేరుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9848850099,9848973985,9848802099,08772289123,9848007033సంప్రదించాల తెలిపారు.

షాపుల కేటాయింపుల్లో పారదర్శకత ఏదీ?

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ కూరగాయల మార్కెట్ సమీపంలో రోడ్డుపక్కన కాలువల మీద బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న వ్యాపారులతో ట్రాఫిక్‌కు తీవ్ర అ ంతరాయం కల్గుతుందని అధికారులు తొలగింపుకు పూనుకున్నారు.అయితే వామపక్షాలకు సంబంధించిన నాయకులు వ్యాపారుల తరఫున అడ్డుకున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేసారు. దాంతో నిరుపేదల పట్ల దయ కల్గిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అధికారులను ఏరియా ఆసుపత్రి మార్గంలో కమ్యూనిటి హాస్టల్ ఎదురుగా ఏర్పాటుకు నిర్ణయించారు. అయితే ఈ కేటాయింపుల్లో వామపక్షాలకు చెందిన నాయకుడు తమ పలుకుబడిని ఉపయోగించి తమకు సంబంధించిన వారికి ముందు వరుసలో కకేటాయింపుకు పూనుకున్నట్లు విమర్శలు చోటు చేసుకున్నాయి. ఈ అంశానికి సంబంధించి లుక లుకలు వినబడుతున్నాయి. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కల్పించుకొని అందరికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆర్‌టిసి బస్టాండు వద్ద అన్నదానం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండు వద్ద గురువారం జనసేన పార్టీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. డొక్కాసీతమ్మ స్ఫూర్తితో ప్రతి గురువారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట భర్త కోట చంద్ర సారధ్యంలో నిరుపేదలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రతి వారం వారం ఇక్కడ క్రమం తప్పకుండా 30 వారాల నుంచి పేదల ఆకలి తీరుస్తున్నారు.ప్రతి వారం సుమారు 300 నుంచి 500 మందికి అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. గురువారం అన్నదానంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్ర కోట పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తొట్టంబేడు మండలం ఇన్‌చార్జి పేట చంద్రశేఖర్, పట్టణ ప్రదాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణయాదవ్,లక్ష్మణ్,శీను, గిరిష్‌కుమార్, హేమంత్‌కుమార్, ప్రదీప్‌కుమార్, మణి, మునిచంద్ర, వెంకటేస్, ఓం కార్,ప్రభాకర్, హేమంత్,నాగార్జున, చందు, హరికృష్ణ, వెంకటేష్, ప్రతాప్‌యాదవ్, వవెంకటయ్య, కళ్ళిపూడి వెంకటేష్, వీర మహిళలు, శారద,గాయత్రి, బత్తెమ్మ,సుబ్బమ్మహాజరయ్యారు.

భక్త కన్నప్ప నాయనారు గురుపూజ మహోత్సవం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మాఘమాసం,మృగశిరిషం సందర్భంగా శివయ్యకు మూడభక్తితో తన కన్నులను అర్పించి మోక్షం పొందిన భక్తకన్నప్ప నాయనారుకు గురుపూజ మహోత్సవంను రెండు రోజుల పాటు నిర్వహించుటకు శివరామస్వామి సారధ్యంలో ఏర్పాట్లు చేపట్టారు. రెండు రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలకు సంబంధించి నిర్వాహకులు ఇలా తెలిపారు.శుక్రవారం శ్రీకాళహస్తి చైన్నై మార్గంలోని పూడి సికె పురం గ్రామంలో భక్తకన్నప్ప కోన అవతార స్థలానికి ప్రయాణం ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహాఅభిషేకం ఆరాధనలు నిర్వహించబడుతుందన్నారు.8 శనివారం ఆధ్యాత్మిక ఉపన్యాసాలు,ఆశీస్సులు అందించబడుతుందన్నారు. అలాగే గురుమహాసన్నిధానం పీఠాధిపతి శ్రీల.శ్రీఅంబలావాన దేశిక పరమాచార్య స్వామిచే ఆధ్యాత్మిక ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు వివరించారు.వేకువ జామున శ్రీజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు,శ్రీకాళిదాస ఓపధువ మూర్తులుచే భక్తకన్నప్ప నాయనారు చరిత్రను తిరుగానం చేయబడుతుందన్నారు.కైలాసగిరుల్లో వెలసిన భక్తకన్నప్పకు అభిషేకం ఆరాధన పూజలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరుని హోర్డింగ్‌లపై బిజినెస్ హోర్డింగ్‌లా?

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన ప్రచార హోర్డింగ్‌లపై బిజినెస్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయటం దారుణమని భారత్ ఆర్గనైజేషన్ ఆఫ్ సోషల్ సర్వీస్ అధ్యక్షుడు శ్రీపురం సుధాకర్, పసుపులేటి నవీన్‌కుమార్‌లు గురువారం సాయంత్రం ఇఓ టి.బాపిరెడ్డికి ఫిర్యాదు చేసారు. కడూరు క్రాస్ జంక్షన్ వద్ద శ్రీకాళహస్తీశ్వరస్వామి చిత్రపటాలు,సేవలు,పూజల వివరాలతో కూడిన ప్రకటన బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. చందన షాపింగ్ మాల్ దేవస్థానం బోర్డుల మీద వ్యాపార ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదు చేసారు. ఇలాగే రేణిగుంట,హైవేపై దేవస్థానం బోర్డులపై వ్యాపారస్థులు తమ ప్రకటన బోర్డులను ఏర్పాటు చేయటం దారుణమని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి కూత వేటు దూరంలో పానగల్ మలుపు వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్‌పై ప్రైవేటు ఫ్లేక్సీలు వెలయటం గమనించదగ్గ విషయం అన్నారు.శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబందించిన సమాచారంతో బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ మేరకు పసుపులేటి నవీన్‌కుమార్, శ్రీపురం సుధాకర్, సాగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మన్న సముద్రం చెరువులో గుర్తుతెలియని వ్యక్తి శవం

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం మన్నసముద్రం సమీపంలోని కొండరాయుడు చెరువులో ఓ గుర్తుతెలియని శవాన్ని గురువారం కనుగొనినట్లు ఏర్పేడు సిఐ జయచంద్ర తెలిపారు.తమకు గ్రామస్థుల నుంచి అందిన సమాచారం మేరకు చెరువు వద్ద వెళ్ళి శవాన్ని బయటకు తీసినట్లు వివరించారు. మృతి చెందిన వ్యక్తి శవం గుర్తుపట్టడానికి వీలులేని విధంగా ఉందని తెలిపారు. ఆతని వయస్సు సుమారు 40-45 వయస్సు కల్గి ఉన్నాడని వివరించారు. ఇతను చెరువులో సుమారు 20రోజుల క్రితం పడిపోయి ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. బహుశా ఆతను బహిర్భూమికి వచ్చి ప్రమాదవశాత్తు పడిపోయి ఉండవచ్చున్నారు. లేదా చేపలు పట్టడానికి వచ్చి పడిపోయి ఉండవచ్చునని తెలిపారు.మృతి చెందిన వ్యక్తి ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు.విఆర్ఓ నాగమల్లి మణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు. శవాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చంద్రగిరి సర్వే నంబర్ 32లో కబ్జా

అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

చంద్రగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామ లెక్కదాఖలా సర్వేనంబర్ 32లో బుచ్చినాయుడుపల్లి సర్పంచ్ రవి నాయుడు కబ్జాకు యత్నించగా గురువారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఏళ్ళతరబడి రెవెన్యూ అధికారులు కాపాడుకుంటూ వస్తున్న సర్వేనంబర్ 32లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాలకు భూమిని కేటాయించగా ఆమేరకు భవనాలు నిర్మించుకుని వినియోగించుకుంటున్నారు. అయితే అక్కడక్కడా కొంత మంది ఆక్రమించుకుని వున్నారు. ఈ నేపథ్యంలో తన పొలానికి ఆనుకునివుందంటూ రవినాయుడు ఆక్రమించుకునేందుకు సుమారు 10 సెంట్లు భూమిని జెసిబితో చదును చేయగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గత కొంత కాలంగా ప్రభుత్వ భూములను కబ్జా చేయడమనేది చంద్రగిరిలో ఫ్యాషన్‌గా మారిందనే విమర్శలు వున్నాయి. సర్వే నంబర్ 32ను పూర్తి స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం రీ సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ, ప్రజా అవసరాలకు వినియోగించుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై వుంది.

అభివృద్ధిని అడ్డుకోవద్దు....

రేణిగుంట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చెన్నై తిరుపతి మూడవ రైల్వే లైన్ అభివృద్ధి పనులకు అడ్డుకోవద్దని రేణిగుంట గువ్వల కాలనీ వాసులతో ఆర్డిఓ తదితర రెవెన్యూ అధికారులు చర్చలు జరిపారు నష్టపరిహారం అందించామని తక్షణం స్థలాలను ప్రభుత్వ స్వాధీనం చేస్తే అభివృద్ధి త్వరితగతిన పూర్తవుతుందని కోరారు. అయితే కొంతమంది ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ రైల్వే స్టేషన్ కు దగ్గరగా ఉంటూ పూసల వ్యాపారం చేసుకుని జీవనోపాధి చేసుకుంటున్నామని ఇక్కడ నుండి ఖాళీ చేస్తే తమకు అనుకూలమైన స్థలం దొరకదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతవరకు తమకు నష్టపరిహారం అందలేదంటూ మరి కొంతమంది తెలిపారు. ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తహసిల్దార్ సురేష్ బాబు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ మురళీకృష్ణ, గాజుల మండ్యం ఎస్సై సుధాకర్లతో గువ్వల కాలనీ నిర్వాసితులు ఆక్రోశించారు

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయిని మృతి.

రేణిగుంట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై రేణిగుంట మండలం మర్రికుంట సమీపంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొన్న ప్రమాదంలో కరిమునిస్సా (45) అనే ఉపాధ్యాయిని మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు రేణిగుంటకు చెందిన కరిమునిస్సా ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్ గా విధులు నిర్వహిస్తున్నారు. యధావిధిగా విధి నిర్వహణ కోసం తన ద్విచక్ర వాహనంలో విధులకు వెళుతుండగా మర్రిగుంట వద్ద ఆమె ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుండి మంగళం డిపోకు చెందిన తిరుపతి మడిబాక పల్లె వెలుగు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమె గాయపడగా దగ్గర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాజులమండ్యం ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముని చంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..

రేణిగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి మాతృమూర్తి ఆనందమ్మ మృతి చెందిన విషయం విధితమే. ముని చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆనందమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముని చంద్రారెడ్డిని ధైర్యంగా ఉండాలని కోరారు.

గ్రామాలలో విద్యుత్ సదస్సులు నిర్వహించండి

పాకాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పాకాల మండల పరిధిలో అన్నదాతలు దీర్ఘకాలి కంగా ఎదుర్కొంటున్న సమస్యలపై మండలంలో విద్యుత్ సదస్సులు ఏర్పాటు చేయాలి అని అన్నదాతల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు తమకు అందుతున్నాయని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి వెంకటాద్రి నాయుడు పేర్కొన్నారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ ట్రాన్స్కో అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించడం లేదని విమర్శలు వస్తున్న నేపథ్యంలో గ్రామ సచివాలయాల్లో ప్రతి నెల మొదటి వారం పాకాల మండలం మొత్తం మీద విద్యుత్ సమస్యలపై స్పందన కార్యక్రమం నిర్వహించి స్థానిక సమస్యలపై వినతులు స్వీకరించి ఫిర్యాదులపై కాల పరిమితి విధించి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ట్రాన్స్ఫార్మర్లు, గ్రౌండ్ ఎర్త్ వైర్లులో పాడవటంలో వోల్టేజి కరెంటు లైన్స్ కిందకి వుంటూ సరైన మెయింటెనెన్స్ చేయకపోవడం ఇక సూరినేనిపల్లె స్కూల్ ముందు విద్యుత్ తీగల వెంబడి చెట్లు భారీ ఎత్తున పెరిగిపోయి. ఉండడం వాటి కారణంగా స్కూల్ పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ బాధ్యత ఎవరిది. త్రి పేస్ షార్ట్ సర్క్యూట్ వలన మండలంలోని వ్యవసాయ మోటార్లు తరచూ కాలిపోతూ ఉండటం వలన రైతులు ఆర్థికంగా చతికిల పడుకున్నారు. కరెంటు ఫోల్లు విరిగిన చోట తిరిగి ఫోల్స్ నాటక పోవటం లాంటి సమస్యలపై ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి పంచాయతీలో విద్యుత్ సదస్సులు నిర్వహించడం చేయమని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు, వెంకటాద్రి నాయుడు కోరుతున్నారు.

మండలంలో 100 శాతం ఉత్తీర్ణత రావాలి

పాకాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి17 నుండి జరిగే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి పాకాల మండలానికి మంచి పేరు తీసుకొని రావాల అని పాకాల మండల విద్యా శాఖా అధికారి బాబ్జి అన్నారు. రెండవ శని, ఆదివారాలలో కూడా ఉపాధ్యాయులు అదనపు తరగతులు నిర్వహించాలని కోరారు. ఆ రోజుల్లో వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా అమలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు రాసిన నోట్స్‌ను ఉపాధ్యాయులు కరెక్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జిలానీ, హేమలత , నాగేంద్ర, సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాస్‌కృషి విజ్ఞాన్ కేంద్రం నందు శాస్త్రీయ సలహా మండలి సమావేశం

రేణిగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవా ర్త

రేణిగుంట మండలం కరకం బాడి పంచాయతీ చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు గురువారం శాస్త్రీయ సలహా మండలి సమావేశం తిరుపతి ప్రాంతీయ వ్యవ సాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డా.వి. సుమతి అధ్యక్షతన జరిగింది. గుంటూరు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాం ఫార్మ్ వ్యవసాయ సంచాలకు డాక్టర్ శివ నారాయణ, డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకటరామన్నగూడం విస్తరణ సంచాలకులు డాక్టర్ గోవిందరాజులు, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు శోభమణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కె.వి.కె శాస్త్రవేత్తలు 202425 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి , 202526 సంవత్సరానికి చేయబోయే కార్యక్రమ ప్రణాళిక కోసం సమావేశం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్ శ్రీనివాసులు తెలిపారు. సమావేశంలో వక్తలు అనేక విషయాలను వివరించారు. ముఖ్యంగా వాణిజ్య, ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించారు, సేంద్రియ ఎరువుల ఆవశ్యకత వివరించారు. పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు ఎలా సాధించాలో కూలంకుషంగా తెలిపారు. సమావేశంలో శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, తిరుపతి, వ్యవసాయ , అనుబంధ శాఖ అధికారులు, ఆకాశవాణి, తిరుపతి అదికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, దత్తత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఈదులగుంటలో 100బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

.తొట్టంబేడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఈదులగుంటలో 100బస్తాలరేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వాటిని స్వాధీనం చేసుకున్నామని టుటౌన్ సిఐ వెంకటేశులు తెలిపారు. ఈదులగుంటలో మద్యాహ్నం అక్రమ రేషన్‌బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో వెంటనే అక్కడకి వెళ్ళి పరిశీలించామని బియ్యం బస్తాలతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు.

తిరుపతి డివిజన్

నేడు తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశం

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10గంటలకు ఎంపిడిఓ సమావేశ మందిరములో జరుగునని ఎంపిడిఓ రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో తిరుపతిరూరల్ మండల అభివృద్ధి, జరగాల్సి అభివృద్ధి పనులపై చర్చజరగనున్నది. ఈ సమావేశంలో ఎంపిటిపి సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

రైతాంగానికి 9గంటలు విద్యుత్ సరఫరా

-ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు

తిరుపతిరూరల్, ఫిబ్రవరి06 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎపిఎస్పీడిసిఎల్ పరిధిలోని రైతాంగానికి 9గంటలె విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల పరిధిలోని రైతులకు 9గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో విద్యుత్ వినియోగానికి అనుగుణంగా వ్యవసాయానికి 9గంటలు విద్యుత్ సరఫరా అంశంపై జిల్లా అధికారులకు చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్) ఆదేశాలిచ్చే క్రమంలో సమయ గణాంకాల్లో పొరపాటు దొర్లిందని తెలిపారు. ఆ తర్వాత సవరణతో కూడిన ఉత్తర్వులను సంబంధిత అధికారులకు జారీ చేసామని తెలిపారు. ఈ అంశంపై సంస్థ సిఎండి నుంచి నోట్ అప్రూవల్ తీసుకోకుండానే ఆదేశాలు జారీ చేసేందుకు గాను చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్)కు చార్జిషీట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

కేవీబీ పురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎరువు, పురుగు మందు దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు, పురుగుల మందుతో పాటు ఓ ఫామ్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేకుండా మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. అలాగే ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ విక్రయించే దుకాణాలపై రైతులు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే రైతు గడువు ముగిసిన ఎరువులు, పురుగుల మందులను విక్రయించకూడదని దుకాణ దారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

బడ్జెట్‌తో రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీ

– ప్రజా సంఘాలు నిరసన

కేవీబీ పురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కేవీబీ పురంలో ఏపీ రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల నకలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసి అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా కాని అమలు చేయకపోగా పోలవరం ప్రాజెక్టుకు, అమరావతి రాజధాని నిర్మాణానికి అరకొర నిధులు అది అప్పు రూపంలో కేటాయిస్తూ రాష్ట్రాన్ని మరింత ఉప్పుల ఊబిలో నెట్టేశారని విమర్శించారు. రైతాంగానికి పంటలకు మద్దతు ధరకు చట్టం చేయకుండా రైతులకు గిట్టుబాటు ధరకు ధాన్యం, కొనుగోలు కేంద్రాలకు మద్దతు ఇవ్వకుండా ద్రోహం చేశారని, వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ఉపాధిహామీ పథకం అమల్లో నిధులు కోత విధించడం వల్ల కూలీలు పనులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి శంకరయ్య, బుజ్జమ్మ, వెంకటమ్మ, చిట్టెమ్మ, మురగయ్య పాల్గొన్నారు.

పాదిరేడు ఆరణ్యం భూములపై రైతులతో ఆర్డీవో సమీక్ష

వడమాలపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

టీటీడీ ఉద్యోగులకు వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యంలో కేటాయించిన భూముల బాధితులతో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ గురువారం సమీక్ష నిర్వహించారు. వడమాలపేట తహసీల్దార్ కార్యాలయంలో రైతులకు సంబంధించిన రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూములు కోల్పో

గూడూరు డివిజన్

రక్తదానంపై అవగాహన సదస్సు

కోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో గురువారం రక్తదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేవారు ఏడాదికి మూడుసార్లు రక్తదానం చేయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురయిన వారు రక్తం అందక ప్రాణాలు విడుస్తుంటారని తెలిపారు. అలాంటి వారికి యువత ఇచ్చే రక్తంతో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బికెఆర్ డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, సైన్స్ అండ్ హుమానిటీస్ విభాధిపతి డాక్టర్ చింతా రవీంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు హరికృష్ణారెడ్డి, ఉదయకుమార్‌రాజు పాల్గొన్నారు.

కొత్త లేబర్ కోడ్లను దగ్ధం చేసిన సిఐటియు

బాలాయపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేశారు. కార్మికుల హక్కులను హరించేందుకు ఈ కోడ్లు వచ్చాయని కొత్త కోడ్లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు జోగి శివయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, సిపిఎం గొట్టిగాడు శాఖ కార్యదర్శి జి రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో మద్యం బాటిల్స్ పట్టివేత

వాకాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : బెల్ట్ షాప్‌లో అక్రమంగా మద్యం బాటిల్స్ అమ్ముతుండగా ఎక్సజ్ సీఐ ప్రసాద్ దాడులు భాగంగా ఓ వ్యక్తి వద్ద 9 బాటిల్స్ దొరికింది. సీఐ వివరాలు మేరకు కోట మండలం, కొత్త పట్నం గ్రామం లోని భాస్కర్ అనే వ్యక్తి అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహించడం జరుగుతుంది అని సమాచారం రావడంతో సీఐ ప్రసాద్ తన బృందం వెళ్లి పట్టుకోవడం జరుగింది. కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, రాధాకృష్ణ పి.వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య, తదితరులు వున్నారు.

సచివాలయాలను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

తడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ కె.రామ్మోహన్‌రావు గురువారం తడ మండల కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తడ ఎంపిడిఓ కార్యాలయం, తడకండ్రిగ-2 సచివాల యాన్ని తనిఖీ చేసి వివిధ అకౌంట్ల రిజిస్టర్లు, రికార్డులు, మండల పరిషత్ జనరల్ ఫండ్స్, 15వ ఫైనాన్స్ రికార్డులు కూడా తనిఖీలు చేసి కొన్ని సమస్య లపై అధికారులు,కార్యదర్శులను ప్రశ్నించారు. తడకండ్రిగ-2 సచివాలయంలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ సర్వేలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. త్వరగా వీటిని పూర్తి చేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రఘు, ఎంపిడిఓ విజయకుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయకుమార్ తమ కార్యాలయానికి వచ్చిన రామ్మోహన్‌రావును సన్మానించారు.

గ్రీవెన్స్ అర్జీలతో పాటు... రీ సర్వేలను వెంటనే పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

వాకాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: గ్రీవెన్స్‌లో వచ్చినటువంటి అర్జీలకు, రీ సర్వే పనుల ప్రజలకు వెంటనే పరిష్కరించాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తెలిపారు. గురువారం వాకాడు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమావేశంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు ప్రజలకు తెలియజేయాలని, అదే విధంగా గ్రీవెన్స్‌లో రెవెన్యూ కార్యాలయం వచ్చినటు వంటి అర్జీలను వెంటనే పరిష్కరించాలని, మండలంలోని జరుగుతున్న రీ సర్వే పనులను సర్వేయర్లు త్వరగా చేయాలని ఆదేశించారు, ఎలాంటి అవకతవకలు జరగకుండా సర్వే చేయాలన్నారు. వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి సమస్యను తీసుకురాకుండా ఎప్పటి కప్పుడు సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.94.56లక్షలు

గూడూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు రెసిడెన్షియల్ స్కూల్‌లకు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతులకు 94 లక్షల 56 వేల రూపాయలు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కోటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరమ్మత్తులకు 35.80 లక్షలు, చిట్టేడు గ్రామంలో ఉన్న ఎస్‌డబ్ల్యూజిహెచ్ మరమ్మతులకు 10 లక్షలు, చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో ఉన్న ఎస్‌డబ్ల్యూబిహెచ్ మరమ్మతులకు 18 లక్షలు, చిట్టమూరు గ్రామంలో ఉన్న ఎస్‌డబ్ల్యూబిహెచ్‌కు 13.72 లక్షలు, గుణపాడు గ్రామంలో ఉన్న ఎస్‌డబ్ల్యూబిహెచ్‌కు 8 లక్షలు, కోట లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్‌కు 8.9లక్షలు మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలో ఒక్క అభివృద్ధి పని జరగలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.

చిట్టేడులో పూరిల్లు దగ్ధం

కోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కోట మండలం చిట్టేడు గ్రామంలో గురువారం కుడుముల చిన అంకయ్యకు చెందిన పూరిల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేలోపు నష్టం జరిగిపోయింది. వంటసామగ్రి, వస్త్రాలు, టివి, మంచినీటి మోటారు కాలిపోయాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు యాకసిరి చిన్నయ్య ఆ కుటుంబానికి రూ.2 వేలు నగదు, 25 కేజిల బియ్యాన్ని అందజేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు దుర్మరణం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో సమీపంలో గురువారం గుర్తుతెలియని వాహనం ఢీకొని ఐస్‌క్రీమ్ ఆటో నడుపుతున్న చల్లా వెంకటకృష్ణయ్య అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఐస్‌క్రీం వాహనం నడుపుతున్న వెంకటకృష్ణయ్య తీవ్రంగా గాయపడి జాతీయ రహదారిపై పడిపోయాడు. అనంతరం తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటకృష్ణయ్య మృతిచెందాడు. మృతునిది వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం గొల్లగుంట గ్రామవాసిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మీడియా సంక్షేమం కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే

గూడూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : మీడియా సంక్షేమం కోసం కృషి చేస్తా అని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు కార్యక్రమం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటిన్ క్లబ్‌లో వైభవంగా నిర్వహించారు. గూడూరు నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌ని శాలువాతో గూడూరు నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గూడూరు శాసన సభ్యులు మాట్లాడుతూ, గూడూరులో నూతన ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం చాలా సంతోషం దాయకం అన్నారు. నూతన కార్యవర్గంకి ప్రత్యేకంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కోట ఆసుపత్రిలో వైద్యసేవలపై సబ్ కలెక్టర్ సంతృప్తి

కోట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కోటలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న సేవలపై గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సబ్ కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఈ ఆసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంట్‌ను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఆ మేరకు ఎక్స్‌రే స్కానింగ్ మిషన్లు ఎలా పనిచేస్తున్నాయనే దానిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మేలయిన వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను ఆయన ప్రశంసించారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దార్ కె.జయజయరావు, వైద్యులు డాక్టర్ డోమా ప్రియరావు తదితరులు ఉన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రుద్రవరం నుంచి కర్లపూడి మీదుగా జరుగుతున్న సాగరమాల రోడ్డు పనులను పరిశీలించారు.

జిల్లా ఎస్పిని కలిసిన ఎమ్మెల్యే పాశం

గూడూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా ఎస్పిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ హర్ష వర్ధన్ రాజుని ఎస్పి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా గురువారం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కలిసారు. నియోజకవర్గ సమస్యలను ఎస్పీకి వివరించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కలిసి పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం జిల్లా డిఆర్ఓ నరసింహని వారి కార్యాలయంలో కలిసి నియోజక వర్గంలోని పలు రెవెన్యూ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ధర్నా

వాకాడు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : వాకాడు మండలం తూపిలి పాలెం సముద్రతీరాన ఎన్ఐఓటి (నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ)లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ధర్నా చేపట్టారు. గురువారం బిజెపి గూడూరు నియోజక వర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, తూపిలి పాలెం కాపులు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ఎన్ఐఓటి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడు తూ ప్రభుత్వ భూములతో స్థానికలు ప్రభుత్వాన్ని కి భూమిని కేటాయించి ఎన్ఐఓటి ప్రాజెక్టును గతంలో ముఖ్యమంత్రితో పాటు సెంట్రల్ మినిస్టర్ తూపిలిపాలెంలో ఎన్.ఐ.ఓ.టి నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు పూర్తె ఎన్ఐఓటి కార్యాలయంలోని స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చి ఇప్పటికి పట్టించుకోని దుస్థితి ఏర్పడిందని పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో తూపిలి పాలెం గ్రామం పెదకాపు మహేంద్ర, స్థానిక ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

20 కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం!

ఎమ్మెల్యే రామకృష్ణ జోక్యంతో ఆగిన దురాక్రమణ

వెంకటగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : వెంకటగిరి పట్టణం నడిబొడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో ఉన్న ఒక ఎకరా 15 సెంట్లు భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. విలువైన స్థలం కబ్జా గురవుతున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు తెలియడంతో ఆయన వెంటనే కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సమాచారం ఇచ్చి కబ్జాను ఆపించారు. ప్రభుత్వ స్థలంలో ఎవరు ప్రవేశించరాదని తాసిల్దార్ రాంబాబు ద్వారా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. కళాశాల ప్రాంతంలో ఉన్న 20కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని కొందరు జెసిబి పెట్టి చదును చేశారు. ఈ స్థలంలో గతంలో కొందరు బోగస్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నట్లు తెలిసింది. ఈ స్థలాన్ని విశ్వదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఒక దాత ఇచ్చినట్లు తెలిసింది. అయితే రికార్డులలో స్థలాన్ని కళాశాల వారు తీసుకున్నట్లు నమోదు కాకపోవడంతో అందరి కన్ను పడింది. కోట్లాది రూపాయలు విలువ చేసే ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు పలువురు ముమ్మారు ప్రయత్నాలు చేశారు. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించినట్లు తాసిల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలాన్ని అన్యాక్రాతం కాకుండా ఎమ్మెల్యే కాపాడడంతో పటాన్ ప్రజలు హర్షిస్తున్నారు. ఈ స్థలంలో ఎవరు ప్రవేశించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రాంబాబు హెచ్చరించారు. స్థలం కబ్జా కాకుండా 4హెచ్చరిక బోర్డులు కూడా పెట్టావని తెలిపారు. ఇక్కడే కాకా పట్టణంలో విలువైన పబ్లిక్ పర్పస్ స్థలాలను కొందరు ఆక్రమి స్తున్నారు. వెంకటగిరిలో స్థలాల విలువ పెరగడంతో కబ్జాదారుల కన్ను పడింది. వెంచర్ల వేసిన పబ్లిక్ పర్పస్ స్థలాలను గుర్తించి అన్యాకురాటం చేస్తున్నారు. మున్సిపాలిటీ వారు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మొత్తం మీద ప్రభుత్వ స్థలం కనిపిస్తే కబ్జా పరమవుతుంది. ఉన్నతాధికారులు చర్య తీసుకుని అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

9న జానపద నృత్య పోటీలు

వెంకటగిరి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ఈ నెల తొమ్మిదో తేదీ ఆదివారం ఉన్నత పాఠశాలలో సాయంత్రం ఐదు గంటలకు జానపద నృత్య పోటీలు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు హేమచంద్ సాయి తెలిపారు. నృత్య పోటీలకు ఎంఈఓ తోట వెంకటేశ్వరరావు తదితరులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద నృత్య పోటీలను కాపాడేందుకు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. జానపద నృత్య పోటీల్లో అందరూ విరివిగా పాల్గొనాలని కోరారు.

ఓ చిన్నారి ప్రాణాన్ని కాపాడిన... అంకుర ఆస్పత్రి డాక్టర్ల బృందం

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : జ్వరం, తలనెప్పితో బాధపడుతూ క్రిటికల్ స్టేజిలో వచ్చిన ఓ చిన్నారి ప్రాణాన్ని అంకుర ఆస్పత్రి డాక్టర్ల బృందం రక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని గురువారం స్థానిక అంకుర ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్లు దినేష్‌రెడ్డి, పార్థసారథి మాట్లాడారు. క్రిటికల్ స్టేజి వెంటిలేటర్‌పై ఉన్న ఆ బాలుడికి శ్వాస ఆక్సిజన్ థెరపీతో తొమ్మిది రోజులు పాటు మెకానికల్ వెంటిలేషన్ ద్వారా ద్వారా వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టిన ఘనత అంకుర ఆస్పత్రికే చెందుతోందన్నారు. ఇప్పటికే ఇలాంటి కేసులను ఛాలెంజ్‌గా తీసుకుని ఎంతో మంది రోగులను కాపాడామని వారు గుర్తు చేశారు. ఆస్పత్రిలోని ప్రముఖ వైద్యులు, సిబ్బంది అందరి సమిష్టి కృషితో ఇది సాధ్యం అయిందని పేర్కొన్నారు. బాలుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ మా బిడ్డ మాకు దక్కడు అనుకున్న తరుణంలో అంకుర ఆస్పత్రి డాక్టర్ల బృందం మా బిడ్డకు అరుదైన ఆపరేషన్ చికిత్స ద్వారా మా బిడ్డను బ్రతికించినందుకు డాక్టర్ల బృందం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకుర ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ స్వామీ ఎక్కడున్నా తిరుపతికి రా...!

- సనాతన ధర్మాన్ని కాపాడూ అంటూ- తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వైసీపీ నేతల వినూత్న నిరసన

తిరుపతి హెల్త్, జనవరి 6 ప్రభాతవార్త : డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వామి తిరుపతి రా...! తిరుపతిలో జరుగుతున్న సనాతన ధర్మాన్ని కాపాడంటూ వైసీపీ నేతలు ప్లేకార్డులు ధరించి వినూత్న రీతిలో ప్రదర్శించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు పసుపులేటి సురేష్, గోపాల్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. పసుపులేటి సురేష్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం తిరుపతి కార్పొరేషన్ పరిధిలో జరిగిన డెప్యూటీ మేయర్ ఎన్నికలలో సనాతన ధర్మం ఏమైందని ప్రశ్నించారు. అసలు నువ్వు ఎక్కడున్నావ్ పవన్ తిరుపతి రా... ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని చూడు. ఏదో లక్ష పుస్తకాలు చదివినావు కదా...ఏమైంది సనాతన ధర్మం అని పవన్ కల్యాణ్‌పై విరుచకపడ్డారు. కూటమి ఇచ్చిన హామీల అమలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యా పవన్ కల్యాణ్ స్వామీ నువ్వు ఎక్కడున్నా తిరుపతికి వచ్చి మీ కూటమి నేతలు చేస్తున్న అరాచకాలను చూడు అన్నారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎప్పటికైనా సింహమే, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాడు. అమలు కానీ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను, యువతను, విద్యార్థిని, విద్యార్థులను మోసం చేసిన ఘనత కూటమికే చెందుతుందని విమర్శించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎటువంటి పదవి, హోదాలేని ఒక సామాన్య వ్యక్తి విమర్శించడం ఏమిటని వైసీపీ నేతలు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారంకు చర్యలు

- తహసిల్దార్లను ఆదేశించిన కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనం నుండి గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి అందిన సమస్యలపై తీసుకుంటున్న చర్యలపై తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, ఆర్ఐలు, సర్వే ఎడి, మండల సర్వేయర్లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించిందన్నారు. ఈ సదస్సుల్లో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీల పరిష్కారంపై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే అర్జీలను ప్రణాళికాబద్ధంగా నిర్ధేశించిన గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, అర్డీఓలు, తహసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలి : జిల్లా ఎస్పి

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త : పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు తెలిపారు. మంగళవారం జనవరి నెలలో పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులును స్థానిక పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్ నందు వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీరు క్రియాశీల సేవ నుండి పదవీ విరమణ చేస్తున్నారని అన్నారు. మీ సుదీర్ఘమైన సేవలు పోలిస్ డిపార్ట్‌మెంట్‌పై చెరగని ముద్ర వేసింది, మీ జ్ఞానం, మార్గదర్శకత్వం, స్నేహాన్ని కోల్పోతున్నాము, కానీ మీరు మీ జీవితంలోని ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడాన్ని కూడా సంతోషిస్తున్నామని చెప్పారు. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ మమ్మల్ని ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, సెక్రటరీ శంకర్‌రెడ్డి, సభ్యులు హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కొత్త మండలాల ఏర్పాటుకు కమిటీ

– రాళ్లబూదుగూరు.. మల్లానూరు మండలాల ప్రక్రియ ఇక వేగవంతం !!

కుప్పం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ప్రజల కోరిక మేరకు పాలనా సౌలభ్యం నిమిత్తం రెండు కొత్తమండలాలు ఏర్పాటుచేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు ఇదివరకే ప్రకటించిన విషయం విదితమే. శాంతిపురం మండలంను విభజిస్తూ రాళ్లబూదుగూరు, కుప్పం మండలాన్ని విభజిస్తూ మల్లానూరు కేంద్రాలుగా నూతన మండలాలను ఏర్పాటుచేయనున్నారు. ఈ నేపథ్యంలో మండలాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈకమిటీలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఛైర్మన్లుగా వ్యవహరిస్తారు. కాగా కమిటీ కన్వీనర్‌గా కుప్పం ఆర్డీఓ వ్యవహరిం చనున్నారు. కమిటీలో జిల్లా, మండల స్థాయి అధికారులు 30మంది సభ్యులుగా ఉంటారు. ఈ నేపథ్యంలో కన్వీనర్‌గా వ్యవహరించే ఆర్డీఓ కమిటీ సభ్యులతో కలసి భూపరిపాలన ప్రధాన కమీషనర్ ఆదేశాల మేరకు కొత్త మండలాలలో వచ్చే ప్రాంతాల విస్తీర్ణం, జనాభా, భూ, రెవెన్యూ డిమాండ్, ఇతర ఆదాయాలపై నివేదిక అందించాల్సి ఉంది. అలాగే భౌగోళిక అనుబంధం, భౌగోళిక లక్షణాలు, సాంస్కృతిక, విద్య అవసరాలు, మౌలిక వసతులు, సమస్యలపై అధ్యయనం చేయాల్సి ఉంది. కాగా ఇదివరకే రాళ్లబూదుగూరు, మల్లానూరు మండలాల విభజనపై తహశీల్దార్లకు సైతం తగు ఆదేశాలు ఉన్నాయి. కుప్పం మండలంలో ఉన్న 29 పంచాయతీల్లో పలు పంచాయతీలను విభజిస్తూ మల్లానూరు మండలానికి, శాంతిపురం మండలంలో ఉన్న 23 పంచాయతీలను విభజిస్తూ రాళ్లబూదుగూరు మండలానికి తహశీల్దార్లు నివేదికలు రూపొందించారు. స్థానిక నేతలు లేవనెత్తిన ఒకటిరెండు సమస్యలు మినహా పంచాయతీల విభజన దాదాపు పూర్తయినట్లే చెప్పాలి. ఈ నేపథ్యంలో కమిటీ కన్వీనర్ నేతృత్వంలో మండలాల విభజనకు సంబంధించి సంబంధిత అధికారుల సమాచారం సేకరించి తగు నివేదికను జిల్లా కలెక్ట